ఇంతలో తలుపుగుద్దిన చప్పుడైంది. ప్రియతమ్ పోయి తలుపుతీసింది. హోటలు బంట్రోతు ఉంగరమొకటి యిస్తూ "అమ్మా బాబుగారిది తీసుకోండమ్మా."

"ఎప్పుడురా మరిచిపోయారు బాబుగారు"

"నిన్నరాత్రి మీరిద్దరు రాలేదమ్మా" అని చెప్పి యిచ్చేసిపోయాడు. ప్రియతమ్, రామారావుదగ్గరికి పోయి "ఏమిటిది" అంది. రామారావు నవ్వుతూ "మోసపోయావు" అని ఉంగరము తీసుకొని నవ్వుతూ—

ఆనాడు సముద్రపొడ్డున నీవు వేణీప్రసాదుని పై ప్రేమమయసృక్కులు బరుపుట నే గమనించలేదనుకుంటివా? సచ్చరిత్రుడగు వేణీప్రసాదుడు నీకు లొంగుననుకుంటివా? ఉత్త మోసపోయితివి. సముద్రతీరమున నీవు కౌగలిచుకొంనిన వేణీప్రసాదు డెవరనుకుంటివి. సినీమాలో నీతో ఆనందించిన వేణీప్రసాదు డెవరనుకుంటివి. లక్ష్మీభవనమున నీతో సుఖించిన వేణీప్రసాదు డెవరనుకుంటివి. నేనే. ఆనాడే అనగా నేను ఊరికి వెళ్లెదనని చెప్పిన మరునాడే వేణీప్రసాదుడు వారి తాతగారింటికి పోయెను.

* * * *

వర్షమొక్కమారుగా వచ్చింది. గాలివీస్తోంది. తడిసెద మనభయము ; వేసెను. రామారావు యింటరుగుమీద నిలబడ్డాము. "ఆశాభంగము పొందితివి" అన్న రామారావుమాట వినవచ్చెను. ఒకరినవ్వు! మరియొకరినవ్వు! ఆవర్షపుహోరులో లీనమైపోయినవి. రామారావు కుశాగ్రబుద్ధి! వేణిప్రసాదుకు శిక్షలచిత్తును!

—వి. వి. జోగారావు.

# నరునికోర్కెలు.

ఉదయం 8 గంటలవుతోంది. అప్పుడే కాఫీ పుచ్చుకొని బయల్దేరాను బ్రహ్మగార్ని దర్శించుకొందామనేకోర్కెతో, నేను వెళ్లేసరికి ఆయన యింకా టాయిలెట్ కాలేదంటే విజిటింగు కార్డు పంపించి హాలులో సోఫాపై కూర్చొనియున్నాను. సుమారు 10 గంటలకు ఆయన చేతితో ఒక కాగితం నోట్లో సిగరెట్టుతో హాజరయి కూర్చొని ఏమిటి సంగతులు అంతా క్షేమమా అని టేబిలుమీదనున్న కాలింగుబెల్లు (calling bell) నొక్కాడు. యింతలో బంట్రోతు రెండుకప్పుల టీతో హాజరయినాడు. టీ పుచ్చుకుంటూ కులాసాగా మాట్లాడుకొంటూ యున్నాము. టీ కప్పులు కాళీచేసి టేబిలుమీద పడవేసి చెరొకసిగరెట్టు ముట్టించాము. "ఏమిటోయ్ మీప్రజాసంఘము తరఫున మాట్లాడ దానికివచ్చేవా ఏమిటి?" అని అడిగేరు. "ఏమిటి ప్రజాసంఘ మేమిటి. అంటూ ఆశ్చర్యంతో తెల్లబోయి అడిగేను." నీకు తెలియదా లేక తెలిసిఅడుగు చున్నావా. అని అడిగేరు. "నాకేమీ తెలియదు ప్రభూ" అన్నాను. "అయితే యీకాగితంచూడు నీకన్నీ సంగతులు బోధపడ్తాయి" అనితాను తెచ్చిన కాగితంచూపిస్తూ అన్నారు. ఆకాగితంతీసి చూచేను గదా. అదియొక పిటీషను. అందులో ఇట్లున్నది.

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులూ సృష్టికర్తలూ అగు శ్రీశ్రీశ్రీ బ్రహ్మదేవులుగారికి భూలోకవాసులగు చిత్ర విచిత్ర సాధారణపురుషులు. (చిత్రపురుషులు అనగా సెర్టిఫికట్ పురుషులు విచిత్రపురుషులుఅనగా దొరవేషముతో యున్న హిందువులు. సాధారణపురుషులు అనగా సనాతనులు) సవినయముగా ప్రార్థించి దాఖలు

328

చేసుకొన్న పిటీషను విన్నపములు. తరువాత—

మహాప్రభూ, పురుషజన్మ కేవల ముత్కృష్టమైన జన్మయని తమ శాస్త్రములు చెప్పుచున్నవి. కాని ఆపురుషజన్మలోయున్న ఆధిక్యతా గొప్పతనమూ యీస్త్రీలు వుంచడంలేదు. తెల్లవారి నుండి మళ్ళీ రాత్రి నిద్రపోవువరకూ వీళ్ళబాధ పడలేక వేశ్యాగృహమునకు పోవడమో లేక ఎక్కడికైనాతిరుగుతూ కొంతకాలం వెళ్ళబుచ్చాము. కాని వాళ్లు బహిరంగంగా సభలుచేస్తూ మమ్ములను బ్రతకనీయకుండా యున్నారు. ఎంతసేపూ "స్వాతంత్రిము" కావాలని గోలపెడ్తాయున్నారు. మాకన్న వారికేమిటి ఎక్కువ వున్నవి. మీసము, గడ్డముతప్ప, కాబట్టి మీకున్న స్వేచ్ఛలో మాకు కొంతభాగంయివ్వండి. మేము అన్నం వండితే మీరు చారు కూరా వండండి. మేము బిందెలుతోమితే మీరు తపేలాలు తోమండి అంటూ స్త్రీలు మమ్ములను బాధపెడ్తాయున్నారు. గాని మహాప్రభూ మీరు ఎట్టిరూల్సు ప్యాసుచేశారో ఆరూల్సుప్రకారం నడుచుకొంటూయున్నాము. కాని మీరు విధించినరూల్సుకు వ్యతిరేకంగా స్త్రీలు తిరుగబడినారు. కాబట్టి మేముగూడా కొన్నిరూల్సు కొత్తగా ప్యాసుచెయ్యమని తమను ప్రార్థిస్తూయున్నాము.

మహాప్రభూ, ఒక బాలుడుగాని ఒక బాలికగాని చాలాకీర్తి సంపాదించేరంటే "నిన్నుగన్న తల్లి ఎంత అదృష్టవంతురాలురా" అని పొగడుతారు. యిదివరకు "నిన్నేతల్లిగన్నదే గైరమ్మా" అని పొగడడమేగాక శాశ్వతంగాయుండేటట్లుగా గ్రామఫోనుప్లేటు యిచ్చేశారు. అమర్చినవారొకరు అన్నట్లు సంతానోత్పత్తిలో మేముగూడ కొంతభాగస్వాములమన్నమాట తమకువిశదమే. మేమెలాగ కష్టపడి కన్నందుకు "నిన్నేతండ్రి కన్నాడే గైరమ్మా" అని పాడకపోవడమేమిటి, మేము చేసుకున్న ఖర్మమా లేక మేము చేసుకొన్న పాపమా? పోనీ "నిన్నేతల్లితండ్రి కన్నారే గైరమ్మా" అని యేనా పొగడవద్దా. అంతేకాని కేవలము స్త్రీలకే పేరొచ్చేటట్లుపాడడం మేము భరించలేము. కాబట్టి యికనుండి శిశువుయొక్క తల మొదలు నడుమువరకు పురుషులకడుపులో పుట్టేటట్లు. నడుము మొదలు కాళ్ళవరకు స్త్రీల కడుపులో పుట్టేటట్లు. ఈరెండుభాగాలు అతుక్కొని శిశువులైనట్లు వాడు కీర్తిసంపాదించినప్పుడు, "నిన్నుగన్న తల్లితండ్రులు ధన్యులుగదా" అని మమ్ములను స్త్రీలనుగూడాపొగడేటట్లు చేయవలసినదని మాప్రార్థన. శివుడు పార్వతికోరినట్లు తనలో అర్థశరీరం ఆవిడకిచ్చి లోకములో "వరములిచ్చే దేవుడురా" అని అనిపించుకున్నట్లు తమరు ఈమాపై కోర్కెలు చెల్లించి మాచే మెప్పులు, మొక్కుబడులు, పొంది మమ్ములను కృతార్థులుగా చేయవలసినదని ప్రార్థిస్తూయున్నాము. యీబాధ్యత తమది. తమరుగూడా పురుషులేగాని తమతో శ్రీ సరస్వతమ్మగారు స్వాతంత్రిముకొరకు మీతో దెబ్బలాడుతుందో లేదో మాకు తెలియదు. బహుశా మీరుచేయు కాలయాపనబట్టిచూడ ఆవిడ మీతో దెబ్బలాడకుండా భావకవుల కవిత్వంలో లీనమై మీతో స్వాతంత్రిముకొరకు దెబ్బలాడలేదని తలుస్తాయున్నాము. కాబట్టి తప్పక యీపిటీషనులోని కోర్కెలుతీర్చ ప్రార్థిస్తూయున్నాము. యీమాకోర్కెలు తీర్చితే. తమరు కారు పంపించనక్కరలేకుండా కాలినడకతోవచ్చి రాబోవు ఎలక్షనులో మాఓట్లు తమకు అర్పించుకొంటాము. [illegible]విధికి రోడ్డు వేయించ నక్కరలేకుండా తిరిగి తమకు

329

గుడికట్టించి తమపూజ సర్వదా చేస్తునేయుంటాము. తమదగ్గరనుండి జవాబువచ్చేదాకా "సంతాన నిగ్రిహ" సాధనచేస్తూ "నాతిగల బ్రహ్మచర్యము" ననుభవిస్తూయుంటాము.

దివ్యచిత్తానికి తేవలయును.
ఇట్లు విన్నవించు విధేయులు,
"యువజన సంఘము"

(సం) చిత్రిపురుషుడు,
ఫ్రెంచికట్ సీతారామయ్య,
మేనేజరు యువజన సంఘము.

(సం) విచిత్రపురుషుడు,
వంకతెడ్ల అచ్చన్న,
యువజన సంఘాధ్యక్షుడు.

(సం) సాధారణపురుషులు,
భక్తధ్యాన బాబూరావు } కార్య నిర్వాహక
భూడిదె సుబ్బయ్య; } సభ్యులు యు॥సం

"ఏమివోయ్ ఏమిటినీయుద్దేశం." అని బ్రహ్మగారు సన్నిడిగేరు. "తమచిత్తం" అని నేనన్నాను ఈమాటమాత్రిం స్త్రీలకు తెలియనివ్వకుమీా జాగ్రిత్త" అని అన్నారు బ్రహ్మగారు "చిత్తం అని అంటూ సెలవుతీసుకొని బయటపడ్డాను. బంట్రోతులు మామూలని చేతులు చాచేరు ఓహో, బ్రిహ్మగారిదగ్గరనుండి వస్తున్నదా. ఈ "మామూలు" అనే వంశంఅనుకొని, తలో కరూపాయి యిచ్చేను" ఓనెరజాణ! స్త్రీలలో కల్లా, జాణవైన నీకు ఈసంగతి తెలియిజేస్తూ యున్నాను. "స్త్రీలకు తెలియనివ్వవద్దు" అని భ్రిహ్మగారు చెప్పినప్పటికి స్త్రీలలో జాణవైన నీకు యిది తెలియపర్చినందుకు నాకు ఏమాత్రం బహుమానం యిస్తారో యికనుండి అన్నిసంగతులు నీకు తెలియపరుస్తాను. ఎన్నోవందలనుంది హస్తములనలంకరింపబోవు. నీస్వాతంత్రిమును అరికట్టు ఆయువజనసంఘమును, ఏమిచేస్తావో? ఆ? ఆ! ఏమిటేమిటి నీనవ్వులచే వారిని తన్మయముత్వ నొందింతువా? సరే, నాబహుమానం మాటో! సరే యిస్తావా, మళ్ళీనెలకి నీకుతెలియపరుస్తానులే.

—ఎస్. భాస్కరరావు.

---

# పుష్పవతియైన యువతులను వివాహముచేయక గృహమందుంచుకొనవచ్చునా?

విచిత్రిపురమను యొకపూరు. అందు నాలుగువర్ణములవారును నివసించుచుందురు. ఆపురమందలి స్త్రీపురుషులు నూటికి 70 మంది Up to date fasion లోనివారు. ఆపట్టణమందుపేరు ప్రిఖ్యాతివడసిన ప్రికాశమను న్యాయవాది (Pleader) కలడు. అతడు యం. ఏ. బి. యల్. ప్యాసైయాడు. ప్లీడరువృత్తినందు వేలకొలది ధనము నార్జించెను. అతని కిరువురు పుత్రిలు,ఒకకుమార్తె కలరు. పెద్దవాడు మద్రాసుక్రిస్టియన్ కళాశాలలో బి. ఏ. (ఆనర్సు) కోర్సు చదువుచుండెను. రెండవవాడు విచిత్రిపురమునకు సమీపముననుండు భగదేవీ పురమందు స్కూల్ఫైనల్ చదువుచుండెను. కుమార్తె విచిత్రిపురములోనే మిడిల్ స్కూల్ నం 3 వ